# పునరావృతం

– కె. కె. భాగ్యశ్రీ

ఎదిగిన బిడ్డలూ, రెక్కలొచ్చిన పక్షులూ ఒక్కలాంటివారే.. రెక్కలొచ్చిన పక్షులు గూళ్లను, తల్లిని వదలి ఎలా ఎగిరిపోతాయో.. పెద్దవారయిన పిల్లలు తల్లిదండ్రులను వదలి తరలిపోతారు.

ఇది జగమెరిగిన జీవిత సత్యం. ఈ సత్యాన్ని సదా మననం చేసుకుంటూ ఉంటాడు నారాయణ.

అందుకు తార్కాణంగా నిలచాడు అతని ప్రాణమిత్రుడు సుధాకరం.

సుధాకరం, నారాయణ బాల్యస్నేహితులు. ఒకే కంచం, ఒకే మంచం అన్న నానుడికి అతికినట్లుగా సరిపోతారు.

అసలు చెప్పాలంటే నారాయణ పెరిగినదే సుధాకరం తల్లితండ్రుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి.

తల్లిదండ్రులు లేని నారాయణని చిన్నప్పటి నుండీ ఎంతో ప్రేమగా సాకారు వాళ్లు.

నారాయణ బ్రతకడానికి బడిపంతులు ఉద్యోగమే చాలనుకొని ఊళ్లో ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా జాయినయ్యాడు.

చిన్నప్పటి నుండీ చదువులో అందరికంటె ప్రథముడిగా నిలచిన సుధాకరానికి అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. ముంబాయిలో పెద్ద పేరున్న కంపెనీలో ఆఫీసరయ్యాడు సుధాకరం.

నారాయణ, సుధాకరం కూడా పెళ్లిళ్లు చేసుకున్నారు.

సుధాకరం భార్య అందమైనది. చదువుకున్నది. సుధాకరం దంపతులు ముంబాయిలో కాపురం పెట్టారు. ఇద్దరేసి పిల్లలకి తండ్రులయ్యారు ప్రియమిత్రులిద్దరూ.

ఇంతలో అనుకోకుండా సుధాకరం తల్లి మరణించింది.

ఆవిడ చనిపోయాక సుధాకరం తండ్రి తీరుతెన్నులే మారిపోయాయి. అస్తమానం శూన్యంలోకి చూస్తూ దేన్నో పోగొట్టుకున్నట్లుగా బాధపడ్తూ ఉండేవారు.

భార్యతో గడిపిన మధురస్మృతుల్ని తలచుకుంటూ కాలం గడిపేవారు.

ఆయన బాధ చూడలేక సుధాకరం ఆయన్ని తనతోపాటు తీసుకెళ్లిపోవాలని ఎంతగానో ప్రయత్నించాడు.

కాని, తను, భార్య ఆ ఇంటిలో పెనవేసుకున్న బంధాన్ని, ఆ జ్ఞాపకాల్ని వదిలి రాలేనన్నారు ఆయన.

కావాలంటే సుధాకరాన్నే ఇక్కడేదో ఉద్యోగం వెతుక్కొని ఉండిపొమ్మన్నారు.

అయితే సుధాకరం భార్య కౌసల్య ఇక్కడ ఉండటానికి అభ్యంతరం తెలిపింది. పిల్లలూ తల్లినే బలపరిచారు. చేసేదిలేక సుధాకరం ప్రక్కఊళ్లో ఉన్న అతని పెద్దక్కయ్యని తండ్రి బాగోగులు చూడవలసిందిగా అర్థించాడు.

తన పితృసమానుడైన ఆయన్ని తనింట్లోనే ఎందుకు ఉంచుకోకూడదని. నారాయణ భార్య కూడా అందుకు అంగీకరించింది. కాని అభిమానధనుడైన రాజయ్య ''ఎందుకురా నారాయణా.. ఒంటి ముండావాడిని, నాకేంపని ఉంటుంది. పనిమనిషి వచ్చి అన్నీ చేసిపోతుంది. నా మంచిచెడ్డలు చూడ్డానికి, క్షేమసమాచారాలు కనుక్కోండికి ఊళ్లో నువ్వు ఉండనే ఉన్నావు. నాకింకేం కావాలి.'' అని కొట్టిపారేశారు. సుధాకరం ముంబాయి వెళ్లిపోయాడు. ఏ ఏడాదికో, ఆర్నెల్లకో వచ్చి తండ్రిని చూసిపోతూ ఉన్నాడు.

ఆవిడ కాస్త మెత్తబడ్డది కాని.. ఆవిడ కూతురు మాత్రం.. ''అమ్మా! మామయ్య చూడవే.. ఎంత తెలివైనవాడో... తాతయ్య బాధ్యత మొత్తం నీ నెత్తిన రుద్దాలని చూస్తున్నాడు'' అంటూ సన్నాయి నొక్కులు నొక్కింది.

తన గురించి జరుగుతున్న ఈ రభసంతా చూసి సుధాకరం తండ్రి రాజయ్యగారు తననెవరూ చూడక్కరలేదని, తానొంటరిగా ఎలాగోలా గడుపుతానని. తనగురించి ఎవరూ తగువులాడుకొని మల్లగుల్లాలు పడక్కరలేదని'' కరాఖండిగా చెప్పేశారు.

ఈ తంతంతా తిలకించిన నారాయణకి ఒక ఆలోచన కలిగింది.

తన పితృసమానుడైన ఆయన్ని తనింట్లోనే ఎందుకు ఉంచుకోకూడదని. నారాయణ భార్య కూడా అందుకు అంగీకరించింది.

కాని అభిమానధనుడైన రాజయ్య ''ఎందుకురా నారాయణా.. ఒంటి ముండావాడిని, నాకేంపని ఉంటుంది. పనిమనిషి వచ్చి అన్నీ చేసిపోతుంది. నా మంచిచెడ్డలు చూడ్డానికి, క్షేమసమాచారాలు కనుక్కోండికి ఊళ్లో నువ్వు ఉండనే ఉన్నావు. నాకింకేం కావాలి.'' అని కొట్టిపారేశారు.

సుధాకరం ముంబాయి వెళ్లిపోయాడు. ఏ ఏడాదికో, ఆర్నెల్లకో వచ్చి తండ్రిని చూసిపోతూ ఉన్నాడు.

పనిపిల్ల ఆయన అవసరాలన్నీ చూస్తూ ఉండేది. నారాయణ రోజూ వెళ్లి ఆయన్నోసారి పలకరించి, కుశలప్రశ్నలు వేస్తూ ఉండేవాడు.

సుధాకరం నారాయణని కలిసినప్పుడల్లా తండ్రి పట్ల నారాయణ కనబరుస్తున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలియపరుస్తాడు.

నారాయణ ఆ మాటలకి నవ్వేస్తాడు.

ఆయనకోసం ప్రత్యేకంగా తనేమీ చేయడంలేదనీ.. కేవలం ఓసారి పలకరించి రావడమేనని అంటాడు తేలికగా.

సుధాకరాన్ని చూసినప్పుడల్లా రెక్కలు రాగానే ఎగిరిపోయిన పక్షులు జ్ఞప్తికొస్తాయి నారాయణకి.

కాని అది సహజం. బ్రతుకుతెరువుకోసం ఏదైనా ఆధారం దొరకగానే కన్నవారిని వదిలి కావలసిన తావులకి తరలిపోవడం తప్పనిసరి అని అనుకొని సుధాకరం పరిస్థితికి జాలిపడతాడు మళ్లీ.

కాలం అలా దొర్లుతూనే ఉంది ఎవరికోసం ఆగకుండా.

● ● ●

''సుధాకరం బాబాయొచ్చాడు'' అంటూ పిల్లలు కేకలు వేయడంతో స్కూటర్ తుడుచుకుంటున్న నారాయణ తలెత్తి అటువైపు చూశాడు.

అప్పుడే లోపలికి అడుగిడుతున్న సుధాకరం చిర్నవ్వు నవ్వాడు అతడిని చూసి. నారాయణ ముఖంలో ఆనందం వెల్లివిరిసింది.

''ఏరోయ్ బాగున్నావా! ఎప్పుడు రాక'' ఆప్యాయంగా అడిగాడు నారాయణ అతడిని కౌగలించుకుంటూ.

''ఇదుగో! ఇవాళ ఉదయమే వచ్చాను. ఆయన పంతం ఆయనదే. అయినా, ఆయన్ని చూడకుండా నేనుండగలనా.. తండ్రిని వదిలేసిన తనయుడని అందరూ నిందిస్తుంటే నేను భరించలేకుండా ఉన్నాన్రా.'' సుధాకరం కళ్లల్లో అశ్రుబిందువులు కదలాడాయి.

''పోనీలేరా! పెద్దాయన అయిపోయారు. ఇంకెన్నాళ్లో బ్రతకరు. ఈ వయసులో ఆయనను బాధించడం ఎందుకు!?'' సర్దిచెప్పాడు నారాయణ.

''అదేకదా నా బాధ. ఈ పెద్దవయసులో ఆయనకేకాలో, చెయ్యో ఉడిగితే ఎవరు చేస్తారు. ఈ సమయంలో ఆయన్ను ఒంటరిగా వదిలేయలేక ఓప్రక్క.. ఇక్కడికి వచ్చి ఉండలేక ఓప్రక్క ఎంతగా నలిగిపోతున్నానో నీకేం తెలుసు?'' బాధగా అన్నాడు సుధాకరం.

ఓదార్పుగా అతని వెన్నుతట్టాడు నారాయణ. 'నిజమే.. వాడు చెప్పింది కూడా..' అనుకున్నాడు.

కాస్సేపు ఆ కబురూ.. ఈ కబురూ మాట్లాడుకున్నారు మిత్రులిద్దరూ.

ఆ కబుర్లలో ఎన్నెన్ని మధుర స్మృతులు దొర్లాయో.. ఎన్ని రమ్యానుభూతులు తలచారో వారికి మాత్రమే తెలుసు.

గలగల పారే ఏటిలో గోచీలు పెట్టుకొని తపతపా ఈతలుకొట్టడం.. కామందుగారి తోటలో దొంగతనంగా మామిడికాయలు కొట్టేసి ఉప్పుకారం అద్దుకు తింటూంటే, కామందుగారి పాలేరు పసిగట్టి వీపు చీరేయడం.. పాఠాలు ఒప్పచెప్పనందుకు సూర్యం మాష్టారిచేత జాయింటుగా తన్నులు తినడం..

సుబ్బలక్ష్మి జడలో ముద్దబంతిపువ్వు లాగి.. ఆ నేరాన్ని నత్తి నాగేశ్వరరావు మీదకి నెట్టేయడం.. ఒకటా.. రెండా.. ఎన్నో.. ఎన్నెన్నో...

హృదయాంతరాల్లో ఇమిడిపోయిన తేనెల తేటలు అవి.

మరో రెండ్రోజులు తండ్రిదగ్గర గడిపి ముంబై వెళ్లిపోయాడు సుధాకరం.

● ● ●


యధాప్రకారం ఆరోజుకూడా స్కూల్నుండి తిరిగొస్తూ.. రాజయ్యగారు ఎలా ఉన్నారోనని ఆయన ఇంటికి వెళ్లాడు నారాయణ.


తలుపుదగ్గరగా వేసి ఉంది. ఏ అలికిడీ లేకుండా ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. ''పెద్దాయన పడుకున్నారేమో..!'' అనుకుంటూ తలుపు తోసుకొని లోపలికెళ్లాడు నారాయణ.

వరండాలో పడకకుర్చీలో చారబడి పడుక్కొని ఉన్నారాయన.

చదువుతూ, చదువుతూ నిద్రలోకి ఒరిగారేమో గుండెలమీద న్యూస్‌పేపర్ తెరచి పెట్టిఉంది.

''పెద్దనాన్నగారూ.. పెద్దనాన్నగారూ..'' పిలిచాడు





## అమితాబ్ కూడా టీవీలోకి



మన బాలీవుడ్ బిగ్ బి కూడా టీవీ రంగంలోకి జంప్ చేశారండీ! 'కౌన్ బనేగా క్రోర్ పతీ' అనే షోలో యాంకర్‌గా అమితాబ్ చేస్తున్నాడు. ఈ షోలో పార్టిసిపేట్ చెయ్యాలనుకునేవారు వారిచ్చిన ఫోన్ నెంబర్స్‌కు కాంటాక్ట్ చేస్తే చాలుట. అంతేకాదు, అయాచితంగా మిలియనీర్స్ కావాలనుకుంటే ప్రోగ్రాంలో వాళ్ళు అడిగే పదిహేను క్వశ్చన్స్‌కి ఆన్సర్స్ పంపిస్తే మీకు నెట్ క్యాష్ ప్రైజెస్ ఇస్తారట. సో! ఇక మొదలెట్టండి మరి మీరు కూడా!

## దటీజ్ సునీల్‌శెట్టి

ఈమధ్య ఓ షూటింగ్ గ్యాప్‌లో సునీల్‌శెట్టి కలిసినప్పుడు మీరు విమర్శలని ఎలా తీసుకుంటారు? అని ప్రశ్నిస్తే నవ్వేస్తూ సద్విమర్శల్ని స్వీకరిస్తాను. అన్యాయంగా ఆరోపిస్తే మాత్రం వినీ విననట్టు ఊరుకుంటాను. మేమూ మనుషులమేగా? మాకూ కష్టాలు, సుఖాలు, నష్టాలు, లాభాలు వుంటాయి. మేము తినేది అన్నమేగా? మాకూ మనశ్శాంతిగా ఉండాలని వుంటుందిగా అంటూ గంటసేపు క్లాసు పీకి పందిరేసాడు. చిత్తం. ఒప్పుకున్నాం సునీల్‌శెట్టిగారూ!

- విరాజి

నారాయణ.

బదులు లేదు.. మనిషిలో కాస్తయినా చలనం లేదు. నారాయణకేదో అనుమానం కలిగింది. దగ్గరగా వెళ్ళి ఆయనను కుదిపాడు.

ఓ ప్రక్కకి ఒరిగిపోయారాయన అచేతనంగా.

ఆయన శాశ్వత నిద్రలోకి వెళ్ళిపోయారని గ్రహించాడు నారాయణ.

నారాయణకు చాలా బాధనిపించింది. కడుపున పుట్టిన బిడ్డలుండి కూడా ఆయనలా దిక్కులేని చావు.. అతని హృదయాన్ని తీవ్రంగా గాయపరచింది.

కడుపులో దేవినట్లయ్యింది. కాని వెంటనే కర్తవ్యం గుర్తుకొచ్చింది. ఎప్పుడో సుధాకరం ఇచ్చిన విజిటింగ్ కార్డు తీసి అందులో ఉన్న నంబరుకి డయల్ చేశాడు.

సుధాకరం భార్య రిసీవ్ చేసుకుందాకాల్ని. నారాయణ చెప్పిన విషయం చాలా సింపుల్‌గా తీసుకున్నట్లుగా ఉందామె.

''అయ్యో అలాగా! ఆయన లేరండీ. ఏదో కాన్ఫరెన్స్‌కని ఢిల్లీ వెళ్ళారు.''

''పోనీ! ఢిల్లీ ఫోన్ నంబరు నీదగ్గరుంటే ఇయ్యమ్మా!''


''సారీ అన్నయ్యగారూ! నాకు తెలియదు.''

''పోనీ నువ్వయినా వస్తే..!''

''నేను రావటానికి కుదరదన్నయ్యగారూ.. పిల్లలకి ఎగ్జామ్స్ అవుతున్నాయి. మానిపించడానికి వీలులేదు. ఎలాగోలా నలుగురు బ్రాహ్మల్ని మాట్లాడి అన్నీ మీరే కానిచ్చేయండి. మీ మేలు జన్మలో మరువం'' కాజువల్‌గా చెప్పేసి ఫోన్ పెట్టేసిందామె.

ఆశ్చర్యపోయాడు నారాయణ. మానవ సంబంధాలెంతగా స్వార్థపూరితమైపోయాయి. మనుష్యుల మధ్య అనుబంధాలు మాసిపోయి, సమసిపోతున్నాయి రానురాను.

ఈ పరిస్థితికి కారణం ఎవరు? కొడుకు రమ్మనగానే అతనితో వెళ్ళి అతని నీడలో శేషజీవితం గడపని సుధాకరం తండ్రిదా! లేక, తండ్రి మనసు గ్రహించి, ఆయన దగ్గరే ఉండి, ఆయన బ్రతుకు కడతేర్చని సుధాకరానిదా?




కారకులెవరైతేనేం.. శిక్ష మాత్రం ఇద్దరికీను.

తలకు కొరివి పెట్టాల్సిన కొడుకుండి కూడా, అతను దగ్గర లేకపోవడం వలన పితృసమానుడయిన ఆయనకు నారాయణే తలకొరివి పెట్టి, జరగాల్సింది జరిపించేడు.

ఇది జరిగిన అయిదు రోజులకి సుధాకరం ఏడ్చుకుంటూ పరుగెత్తుకొచ్చాడు.

తండ్రి జీవితాన్ని ప్రశాంతంగా కడతేర్చలేకపోయిన తన అసమర్థతకు వెక్కి వెక్కి విలపించాడు. కడసారి చూపులకు నోచుకోనందుకు నొచ్చుకున్నాడు.

అతన్ని ఊరడించాడు నారాయణ, జరిగిందానికి అతడు బాధ్యుడుకాదని సుధాకరాన్ని ఓదార్చాడు.

మిగిలిన కార్యక్రమాలన్నింటినీ ఘనంగానే జరిపించాడు సుధాకరం.

అన్ని కార్యాలు పూర్తయినాక, వెళ్తూ వెళ్తూ ఆ ఇంటిని అయినకాడికి అమ్మేయమని అతనికో సూచన ఇచ్చిమరీ వెళ్ళాడు.

కన్నతండ్రితోనూ పుట్టిపెరిగిన ఆ ఇంటితోనూ అతని అనుబంధం అక్కడితో తెగిపోయింది.

ఆ తరువాత సుధాకరం ఆ ఊరు రావడం తగ్గించేశాడు.

ఏ ఏడాదికో, రెండేళ్ళకో అప్పుడప్పుడు వచ్చి, ఓ రెండుమూడ్రోజులు నారాయణ దగ్గర గడిపి వెళ్తూండేవాడు.

ప్రవాహవేగంతో పరుగులిడే కాలంతోపాటు మనమూ పరుగులు తీయాలి.

నారాయణ పిల్లలిద్దరూ పెరిగి పెద్దవారయ్యారు. పెళ్ళిళ్ళు కూడా అయ్యాయి. సుధాకరం పిల్లలు కూడా ప్రాజ్ఞులయ్యారు. కూతురికి మంచి సంబంధమే చేశాడు. కొడుకు స్టడీస్ పేరుతో అమెరికా వెళ్ళి, అక్కడి అమ్మాయినే పెళ్ళి చేసుకొని, అక్కడే సెటిలయ్యాడు.

రిటైర్‌మెంట్ తరువాత సుధాకరం విశాఖపట్నం వచ్చి అక్కడే స్వంత ఇల్లు కట్టుకొని స్థిరపడ్డాడు.

విశాఖలో ఉండేవారు కాబట్టి, తరుచు స్నేహితులిద్దరూ కలవడానికి వీలయ్యేది.

ఎలాగూ పెద్దవారమయ్యాం కదా అని కాశీ గయ అన్నీతిరిగి కాస్తంత ప్రశాంతతను పొందుదామని తీర్థయాత్రలకు బయలుదేరారు నారాయణ దంపతులు.

దాదాపు దేశంలోని పుణ్యక్షేత్రాలన్నీ దర్శించి ఓ నెల్లాళ్ళ తరువాత ఇంటికి వచ్చారా దంపతులు.

ఇంటికి రాగానే కోడలు పిడుగులాంటి వార్తను చెప్పింది నారాయణకు.

సుధాకరం భార్య హఠాత్తుగా హార్ట్ ఎటాక్‌తో మరణించిందని ఆ వార్త.

నారాయణ చేష్టలుడిగిపోయాడు. ఈ పెద్దవయసులో సుధాకరానికి ఎంత కష్టం వచ్చిపడింది. సహధర్మచారిణి ముందర తరలివెళ్ళిపోయి అతడిని ఏకాకిని చేసిందా!

నారాయణకీ వార్త తెలిసేసరికే, ఆవిడ చనిపోయి వారంపైనే అయ్యింది.

వెంటనే హుటాహుటిన వైజాగ్ బయలుదేరి వెళ్ళాడు.

నారాయణను చూడగానే భోరుమన్నాడు సుధాకరం.

''ఒరే! నా కౌసల్య ఎంతటి స్వార్థపరురాలో చూశావా! నా చేతులమీదుగా తను వెళ్లిపోయింది!'' అతని ఆక్రోశం అంబరాన్ని అంటింది.

''ఊరుకోరా ఊరుకో! ఏ జీవికయినా ఇది తప్పనిది. ఏ మనిషీ మృత్యువుకు అతీతుడు కాడు. కాకపోతే కాస్త ముందు వెనుక, అంతే!'' వేదాంతధోరణిలో అన్నాడు నారాయణ.

ఎంతగా ఉపశమింపచేసినా ప్రజ్వరిల్లిన విలాపాగ్ని అంతవేగంగా చల్లారదని అతనికి తెలుసు.

ఇంతలో అక్కడికి సుధాకరం కూతురు, కొడుకు వచ్చారు.

వాళ్లనీ పలకరించాడు నారాయణ. పరామర్శలయ్యాయి.

''అంకుల్! డాడీ చూశారా! మాతో రారట. ఆయనొక్కరూ ఇక్కడే ఉంటారుట'' ఫిర్యాదు చేస్తున్నట్లుగా అంది సుధాకరం కూతురు రమ్య.

''ఏరా! నిజమా.. వెళ్ళనంటున్నావుట?''

''ఎలా వెళ్లనురా! నేను, కౌసల్య ఎన్నో రోజుల తరబడి ఆలోచించి, ఆలోచించి మంచి ప్లాన్‌తో కట్టుకున్న ఇల్లు ఇది. మా ప్రేమసౌధం. దీన్ని వదిలి నేనెక్కడికీ వెళ్లను'' రోదిస్తూ అన్నాడు సుధాకరం.

''అదుగో ఆ మొండి పట్టుదలే వద్దనేది. మేం దూరంగా వెళ్లిపోతే మీరొక్కరూ ఇక్కడ ఒంటరిగా ఏం చేస్తారు? ఈ వయసులో మిమ్మల్ని ఒంటరిగా వదిలేశామన్న అప్రతిష్ట మాకు తేవాలనా!'' ఈసారి కొడుకు ప్రవీణ్ కలుగజేసుకున్నాడు.

''ఒరే ప్రవీణ్! ఇక్కడే రావ్‌జీ ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్‌లో మంచి జాబ్ ఇప్పిస్తాను. ఇక్కడే ఉండిపోరాదూ!'' ఆశగా కొడుకువైపు చూస్తూ అన్నాడు సుధాకరం.

''వాట్ డాడీ! మీగ్గాని మతిపోయిందా! ఫారిన్ ఛాన్స్ దొరకడమే పెద్ద లక్. కాని మీరు.. అక్కడ మానేసి ఇక్కడకురమ్మనటం, వాట్ ఏ జోక్. అందునా స్వప్న అమెరికాలోనే పుట్టిపెరిగిన అమ్మాయి. ఆమె ఈ డర్టీ కంట్రీకొచ్చి అస్సలు అడ్జస్టవలేదు. అయాం సారీ'' అన్నాడు ప్రవీణ్ నోట్లో చూయింగ్ గమ్ నములుతూ.

హతాశుడైనట్లు చూశాడు సుధాకరం. తన పాఠం తనకే ఒప్పజెప్తున్నాడా? గతమంతా గిర్రున తిరిగింది అతని కన్నుల ముందు.

తండ్రి వేడికోలు, తన తిరస్కారం.. కళ్లకు కట్టినట్లుగా కనిపించింది. ఆనాడు తండ్రి పడిన ఆవేదన ఇప్పుడు అనుభవంలోనికి వస్తోంది తనకు.

ఆనాడు తను పుట్టిపెరిగిన ఊరినే ద్వేషిస్తే, ఈనాడు వీడు ఏకంగా మాతృదేశాన్నే డర్టీ అంటున్నాడు.

నిన్న తను, నేడు తన బిడ్డ. రేపు వాడి బిడ్డ. అందరూ ఇంతేనా. నిన్నటి చరిత్రే తిరిగి పునరావృతం అవుతోందా?

బిడ్డల్ని కన్న ఏ తల్లిదండ్రులకైనా ఇది తప్పనిసరి కాబోలు.

''డాడీ.. నాకు ఫ్లైట్‌కు టైమయ్యింది. నేను వెళ్లొస్తాను'' హడావుడిగా వాచ్ చూసుకుంటూ అన్నాడు ప్రవీణ్.

''అదేంటిరా! కనీసం అమ్మ కార్యాలయ్యేదాకా అయినా..?''

''ఏంటి డాడీ.. ఇంకా ఈరోజుల్లో కూడా ఈ చాదస్తం. వీటన్నింటినీ ఇంకా ఎవరు ఆచరిస్తున్నారు? అమ్మకు ఒంట్లో బాగులేదని తెలియగానే హర్రీ బర్రీగా పరుగెత్తుకొచ్చేశాను. లీవ్ కూడా లేదు. నేను వెళ్లితీరాలి'' అసహనంగా అన్నాడు ప్రవీణ్.

''అన్నయ్యను వెళ్లనీండి.. నేనుంటానులెండి'' అంది రమ్య.

ఆడపిల్ల కాబట్టి ఆమాత్రం అభిమానం ఉంచింది అనుకున్నాడు నారాయణ.

ప్రవీణ్ వెళ్లిపోయాడు. రమ్య లోపలికి పనిచూసుకుందికి వెళ్లింది.

నారాయణ, సుధాకరం మిగిలారు.

''ఒరే! నారాయణా.. చూశావురా వాడెంత నిర్దాక్షిణ్యంగా మాట్లాడాడో. అవునులే.. ఈ విషయంలో వాడికి నా పోలికే వచ్చింది. భార్యను పోగొట్టుకొనే విషయంలో నాన్న పోలిక నాకొస్తే.. నన్నొదిలి పోవడంలో వాడికి నా వారసత్వమే వచ్చింది. నాకీ శాస్తి కావలసిందేరా. నాన్నగారనుభవించిన రంపపు కోత నేనూ అనుభవించవలసిందే. ఇది నాకు తగిన పరాభవమే!'' చిన్నపిల్లాడిలా పొగిలి పొగిలి ఏడుస్తున్నాడు సుధాకరం.

అతనలా పసివాడిలా ఏడవటం చూసిన నారాయణ గుండె ద్రవించిపోయింది. కానీ.. ఈ జీవితచక్రంలో ఇలాంటి అనుభవాలు రిపీట్ అవుతూనే ఉంటాయి మరల మరలా.

నిన్నకి నేడు.. నేటికి రేపు.. రేపటికి ఎల్లుండి. ఎప్పుడూ.. ఎప్పుడూ వెన్నంటే ఉంటాయి.

నిన్న మనమేం చేశామో.. నేడు అది మనకి అనుభవంలోకి వస్తేగాని మనిషికి జ్ఞానోదయం అవదు. హృదయనేత్రం తెరుచుకోదు.

మనిషిలో పశ్చాత్తాపం వెల్లువలా పొంగదు.

చరిత్ర ఎప్పుడూ పునరావృతం అవుతూనే ఉంటుంది.

వెక్కివెక్కి ఏడుస్తున్న సుధాకరం భుజం నిమురుతూ ఉండిపోయాడు నారాయణ.

★

## ఎక్స్‌ప్రెస్!

టీచరు చాలావేగంగా పాఠం చెప్తున్నాడు. ఒక విద్యార్థి లేచి నిలబడి ''సార్! మీరు చెప్పేదేమిటో ఒక్క ముక్క కూడ నాకర్థం కావటంలేదు. మీరు ఎక్స్‌ప్రెస్ ట్రయిన్‌లా వెళ్ళిపోతున్నారు'' అన్నాడు.

''అయితే, క్లాసులోంచి బయటకిపో! ప్యాసింజర్‌లో వెడదామనుకునే వాళ్ళకి ఎక్స్‌ప్రెస్‌లో చోటు లేదు'' అన్నాడు టీచరు.

- **తటవర్తి రామచంద్రరావు** (న్యూఢిల్లీ)

## ఫ్రీ

కొత్తగా కాలేజీలో చేరిన లెక్చరర్ స్టూడెంట్స్‌లో బెరుకు పోగొట్టాలనే ఉద్దేశ్యంతో-

''మీరు నాతో చాలా ఫ్రీగా, ఒక ఫ్రెండ్‌లా మాట్లాడొచ్చు. అప్పుడే మన మధ్య అండర్‌స్టాండింగ్ వుంటుంది..'' అని చెప్పుకుపోతున్నాడు.

అంతలో వెనక బెంచీనుండి, ''అలాగేలేరా'' అన్నాడు ఓ ఆకతాయి.

## మార్పు

రోమియోలాంటి సుబ్బారావు, ఉన్నట్టుండి సిన్సియర్‌గా మారిపోయాడు. దించిన తల ఎత్తకపోవడం, ఎవ్వరివంక చూడకపోవడంతో కాలేజీ ప్రిన్సిపాల్ బ్రహ్మానందం నుండి అటెండర్ అప్పారావువరకూ అందరూ ఆశ్చర్యపోయారు.

ఉండబట్టలేక సుబ్బారావుని అప్పారావు అడిగాడు-

''ఏంటి బాబూ! ఎలా ఉండేవాడివి, ఎలా మారిపోయావు? ఏంటి విషయం?''

''ఆ, ఏంలేదు. మొన్న ఒకరోజు రోడ్డుమీద నడుస్తుంటే ఐదొందలు దొరికాయి. అందుకని..'' చెప్పి తల దించుకొని రోడ్డుమీద చూసుకుంటూ వెళ్లిపోయాడు.

- **యం.వి. దాస్‌ప్రకాష్** (హైదరాబాద్)

